నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30.3°
కనిష్ఠం 17.2°

సిద్దిపేట

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntsiddipet.com పేజీలు : 16



వర్గల్ మండలం నాచగిరి ఆలయంలో లక్ష్మీనారసింహుడి దర్శనం కోసం భక్తుల బారులు

ఉత్సాహంగా..

- జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- పటాకులు కాల్చి.. కేక్‌కట్ చేసి నయా సాల్‌కు స్వాగతం
- దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలకు పోటెత్తిన జనాలు
- సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు సోలిపేట, వొడితెల

8

కొత్త ఆశలతో.. సరికొత్త ఆలోచనలతో మొగ్గతొడిగిన నూతన సంవత్సరాన్ని జిల్లా ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. పటాకుల మోత, కేక్ కటింగ్స్, యువతీ యువకుల కేరింతల నడుమ అర్ధరాత్రి ప్రారంభమైన వేడుకలు రోజంతా ఉత్సాహంగా కొనసాగాయి. కొత్త సంవత్సరం సెలవు రోజు కూడా కావడంతో ఆలయాలు, పర్యాటక ప్రాంతాలకు జనాలు పోటెత్తారు. దేవుళ్లను దర్శించుకొని పిల్లా, పాపలతో సందడిగా గడిపారు. దుబ్బాక రామసముద్రం చెరువు కట్టపై ఎమ్మెల్యే రామలింగారెడ్డి, హుస్నాబాద్‌లో వొడితెల సతీష్‌కుమార్‌లు 'నూతన' సంబురాల్లో పాల్గొని కేక్‌కట్ చేశారు.

- నమస్తే తెలంగాణ, కలెక్టరేట్



రామసముద్రం చెరువుకట్టపై కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి



వడివడిగా

10

'సీఎం'బడి..!

- రూ. 10 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్
- శరవేగంగా కొనసాగుతున్న నిర్మాణం
- ఒకేభవనంలో పాఠశాలతో పాటు జూనియర్ కళాశాల..
- నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే సోలిపేట
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి..

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అక్షరాలు దిద్దిన బడి.. సరికొత్తగా ముస్తాబవుతున్నది.. సకల హంగులతో అత్యాధునిక సదుపాయాలతో కార్పొరేట్ స్థాయిలో సిద్ధమవుతున్నది. ఏండ్ల నాడు నిర్మించిన దుబ్బాక ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఎమ్మెల్యే రామలింగారెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. నూతన భవన నిర్మాణానికి మొదట రూ. 4.67 కోట్లను మంజూరు చేయడంతో పాటు ఆయనే స్వయంగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న జూనియర్ కళాశాల భవనం కూడా శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న సీఎం రెండింటినీ కలిపి ఒకేచోట నిర్మించాలని అక్కడిక్కడ ఆదేశాలు జారీచేయడమే కాదు రూ. 10 కోట్లు మంజూరు చేశారు. నమూనాను సిద్ధం చేసి ప్రభుత్వం అనుమతితో నిర్మాణం ప్రారంభించిన అధికారులు వచ్చే విద్యాసంవత్సరం నాటిని పూర్తిచేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి నిరంతరం పనులు పర్యవేక్షిస్తూ.. పురోగతిపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. వేగవంతమయ్యేలా అధికారులకు సూచనలిస్తున్నారు.

-దుబ్బాక టౌన్



కాస్మోటిక్ కిట్లు

- కస్తూర్బా, మోడల్ స్కూల్ విద్యార్థినులకు నూతన సంవత్సర కానుక
- 15 రకాల వస్తువులతో రూ.290 విలువ చేసే కిట్
- 8న పంపిణీ చేయనున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
- జిల్లాలో 2569 మంది కస్తూర్బా, 1200 మంది మోడల్ విద్యార్థినులకు ప్రయోజనం

10



దుబ్బాక

ntnews.com ntsiddipet.com

ఎమ్మెల్యే సోలిపేటకు నేతల శుభాకాంక్షలు



ఎమ్మెల్యే సోలిపేటకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నేతలు

మిరుదొడ్డి : ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డిని సిద్దిపేట స్వగృహంలో సోమవారం మిరుదొడ్డి టీఆర్ఎస్ నేతలు కలిసి పుష్ప గుచ్చం అందజేసి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో మిరుదొడ్డి ఎంపీటీసీ (2) దార స్వామి, ఏఎంసీ డైరెక్టర్ మొగుళ్ల ఐల్లం, టీఆర్ఎస్ పార్టీ మిరు దొడ్డి మండల బీసీ సెల్ కన్వీనర్ సిరినేని వెంకటయ్య, నేతలు జ్ఞానేశ్వర్, లింగం తదితరులు ఉన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

మిరుదొడ్డి : రాష్ట్రంలోని 31 జిల్లాల్లో సాగుకు 24 గంటల విద్యుత్ సర ఫరా చేసి సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలిచారని మిరుదొడ్డి ఎంపీటీసీ (1) గొట్టం భైరయ్య, టీఆర్ఎస్ యువత అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బలిజ రమేశ్, గొట్టం స్వామి అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 23 లక్షల పంపు సెట్లకు విద్యుత్ సరఫరా చేయడం గర్వకారణమన్నారు. నిరంతరం పేదల కొరకు పడుతున్న భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రా వుకు, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్ నేతలు కూచిగారి భూమ రాజయ్య, అస్కు స్వామి ఉన్నారు.

స్వచ్ఛ చిట్టాపూర్‌గా నిర్మిస్తాం



చిట్టాపూర్‌లో ఐఎస్ఎల్ బిల్లును అందిస్తున్న సర్పంచ్ రాజయ్య

దుబ్బాక, నమస్తే తెలంగాణ : చిట్టాపూర్‌లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు స్వచ్ఛ గ్రామంగా తీర్చిది ద్దుతామని సర్పంచ్ పోత నక రాజయ్య అన్నారు. సోమవారం చిట్టాపూ ర్‌లో వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మిచుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నగదును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మరుగుదొడ్లి నిర్మిం చుకున్న లబ్ధిదారుడికి రూ.12వేలు చొప్పున గ్రామంలో 50 మంది లబ్ధి దారులకు నగదు అందజేసినట్లు తెలిపారు. మరుగుదొడ్ల వినియోగంపై యువజన సంఘాలు, మహిళ సంఘాలతో ప్రజలకు చైతన్యం కల్పించా మని, హరితహారంలో మొక్కలు నాటించామని, స్వచ్ఛ కార్యక్రమాలు మెరుగుపరిచి త్వరలోనే స్వచ్ఛ గ్రామంగా ఎంపికకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపస ర్పంచ్ మంతూరి లక్ష్మి, వార్డు సభ్యులు , పంచాయతీ కార్యదర్శి నిహారిక, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ జీవన్ తదితరులున్నారు.

టీఆర్ఎస్‌తోనే గీత కార్మికుల అభివృద్ధి

దుబ్బాక, నమస్తే తెలంగాణ : టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కల్లుగీత కార్మికు లకు ప్రయోజనం చేకూరిందని గౌడసంఘం జిల్లా నాయకుడు, దుబ్బాక ఏఎంసీ వైస్ చైర్మన్ పోలబోయిన నారాగౌడ్ అన్నారు. సోమవారం విలే కరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గీత కార్మికుల అభివృద్ధికోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు మరిచిపోలేనివ న్నారు. తాటి, ఈత చెట్లపై పన్నులను రద్దు చేయటం సంతోషకరమ న్నారు. టీఎఫ్‌టీలను సొసైటీలుగా మార్చటం, పదేండ్లకోసారి సొసైటీలను రెన్యూవల్‌కు అవకాశం కల్పించడం, సొసైటీలలో పని చేస్తున్న గీతకార్మి కులకు గుర్తింపు కార్డులు, కల్లు గీసేందుకు మిషన్లను పంపిణీ వంటి సంక్షేమ పథకాలతో గీత కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కల్లుగీత కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు, నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రామ లింగారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మిరుదొడ్డి : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) క్యాలెం డర్, డైరీ-2018లను మిరుదొడ్డి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మె ల్యే స్వగృహంలోఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ ఉపాధ్య క్షుడు జి.తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పొన్నమల రాములు ఉన్నారు.



మిరుదొడ్డి : టీపీటీఎఫ్ డైరిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సోలిపేట

నయాసాల్.. ఫుల్‌జోష్

- ముంగిళ్లలో ముత్యాల ముగ్గులు
- స్పటిక లింగేశ్వరుడికి నువ్వుల తైలాభిషేకం
- ఆర్ఎల్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ





తొగుట : స్పటిక లింగేశ్వరుడికి మాదవానంద సరస్వతీ తైలాభిషేకం, ఆలయంలో బారులు తీరిన భక్తులు

దుబ్బాక, నమస్తే తెలంగాణ/దుబ్బాక టౌన్/మిరుదొడ్డి/దౌల్తాబాద్ : నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుక లు ఘనంగా జరిగాయి. రామసముద్రంకట్టపైన ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్ధరాత్రి నుంచి యువత 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పటాకులు కాల్చి బంధుమిత్రులతో సందడి చేశారు. గ్రామాల్లో రికార్డింగ్ పా టలతో యువత ఆనందోత్సాహంతో ఆడిపాడారు. సోమ వారం వేకువజాము నుంచే ఇండ్ల ముందు మహిళలు ముగ్గులు వేశారు.

కిటకిటలాడిన దేవాలయాలు

చౌదర్‌పల్లిలో దుబ్బరాజేశ్వరాలయం, కూడవెళ్లి రామ లింగేశ్వరాయం, రేకులకుంట మల్లిఖార్జునాలయాలు భక్తుల సందడితో నెలకొంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించు కొని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దుబ్బాక వేంకటేశ్వరాలయం, నీలకంఠేశ్వరాలయం, కేదారీశ్వరా లయం, వీరాంజనేయ దేవాలయాలకు భక్తుల తాకిడి అధి కంగా వుంది. ఈ కొత్త యేడాదిలో పాడిపంటలు, పిల్లాపా పలతో చల్లంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవం తుడ్ని ప్రార్థించుకున్నారు. క్రైస్తవుల ప్రార్థన మందిరమైన చ ర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేడాదంతా మంచి జరు గాలని క్రీస్తును ప్రార్థించారు.

ఆర్ఎల్ఆర్ యూత్ బైక్ ర్యాలీ

సోమవారం నూతనంగా ఏర్పాటైన ఆర్ఎల్ఆర్ యూత్ ఫోర్స్ స భ్యులు దుబ్బాక ప ట్టణంలో బైక్ ర్యా లీని నిర్వహించా రు. ఈ సందర్భం గా నూతన సంవ త్సర వేడుకల్లో ఎం పీపీ ర్యాకం పద్మా శ్రీరాములు, జడ్పీ టీసీ ఏల్పుల గౌత మీమహేష్, ఏఎం సీ చైర్మన్ గుండెల్లి ఎ ల్లారెడ్డి పాల్గొని సంబురాలు జరు పుకున్నారు. అనంతరం దుబ్బాకలోని తెలంగాణ తల్లి, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, లాల్ బహుదూర్‌శాస్త్రి తది తర విగ్రహాలకు పూలమాలలు వేసిన యూత్ ఫోర్స్ స భ్యులు బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పర్సకృష్ణ, భా నుప్రసాద్, ఆస రాజశేఖర్, పాపని సురేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు. దౌల్తాబాద్‌లో జరిగిన కొత్త సంవత్సర వేడుకల్లో ఎంపీటీసీ ఉమాదేవీభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక టౌన్ : దుబ్బాకలో వేడుకలు జరుపుకుంటున్న ఆర్ఎల్ఆర్ యూత్ ఫోర్స్ సభ్యులు

తొగుట : మండల ప్రజలు ఉత్సాహంగా కొత్త సంవత్సరా నికి వినూత్నంగా స్వాగతం పలికారు. సోమవారం ఉద యం గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజాది కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా తొగు ట-రాంపూర్ మదనానంద శారదా పీఠంలో సాంప్రదా యంగా స్పటిక లింగేశ్వర స్వామికి నిర్వహించిన 1,100 కిలోల నువ్వుల తైలాభిషేకం కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పీఠాధిపతి మాదవానంద సరస్వతీ స్వామి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మాట్లా డారు. ప్రజల లోక కల్యాణార్థం ఏటా స్పటిక లింగేశ్వర స్వామికి వివిధ రూపాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి దంపతులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.ఈసందర్భంగా అన్నదానం, అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు.







దుబ్బాక, దుబ్బాక టౌన్, మిరుదొడ్డి : ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేస్తున్న మహిళలు, చిన్నారులు

గ్రామ ప్రజల దాహార్తి తీర్చడంమే ధ్యేయం

దౌల్తాబాద్ : గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నా మని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ రణం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం గొడుగుపల్లి గ్రామంలో తన తల్లి కీ.శే.రణం ఈశ్వరమ్మ స్మారకార్థం, ఎమ్మెల్యే సోలిపేట సహకారంతో మంచినీటి ట్యాంకర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ నీటి ట్యాంకర్‌ను విని యోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రామలింగారెడ్డి సహకారంతో గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రణం జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వాటర్‌ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రణం శ్రీనివాస్‌గౌడ్

సంఘం భవనం నిర్మాణం కోసం మహిళల నిరసన



లచ్చపేటలో మహిళాభవన్ నిర్మాణం కోసం మహిళల నిరసన

దుబ్బాక, నమస్తే తెలంగాణ : గ్రామంలో కొందరి స్వార్థ రాజకీయాలతో మహిళా భవన నిర్మాణానికి అడ్డుగా మారారని టీఆర్ఎస్ నగర పంచాయతీ మహిళా విభా గం అధ్యక్షురాలు దాత్రిక భా గ్యలక్ష్మి , మహిళా సంఘం అ ధ్యక్షురాలు కొండ లక్ష్మీనర్స వ్వ, శ్యామల మండిపడ్డారు. లచ్చపేటలో మహిళా సం ఘం భవనం నిర్మించాలని కోరుతూ సోమవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టా రు. భవనస్థలం వద్ద మహిళలు సూమారు మూ డు గంటల పాటు బైఠాయించారు. దుబ్బాక పోలీసులు సంఘటన స్థలం వద్దకు వచ్చి మహి ళాసంఘాల నాయకులకు నచ్చజెప్పి నిరసన విర మించారు. ఈ సందర్భంగా దాత్రిక భాగ్యలక్ష్మి మాట్లాడుతూ లచ్చపేటలో మహిళా భవనం ఎమ్మెల్యే రామలింగారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే రూ.10 లక్షలు మంజూరు చేశారని తెలి పారు. గ్రామంలో హనుమాన్ దేవాలయం పక్కన గల స్థలంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి గ్రామైక్యసంఘం తీర్మానం చేసుకు దన్నారు. మాజీ సర్పంచ్ బంగారయ్య స్వార్థ రాజ కీయంతో ఈ స్థలంలోనే అంబేద్కర్ భవన్ నిర్మిం చాలని ఎస్సీలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళాభవన్ కోసం తాము ఎంతటి పోరాటానికైన సిద్దమన్నారు. నిర సనలో పెద్ది లక్ష్మి, రాజేశ్వరి, చంద్రకళ, కైసర్, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

కాశోల్ల జీవితాల్లో వెలుగులు నింపుతాం



తుక్కాపూర్‌లో ఎక్స్ రోడ్‌లో కాశోల్ల కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సోలిపేట

■ శాసన సభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

తొగుట : తమ రెక్కల కష్టంతో ఎంతో మందికి పక్కా ఇంటి కళ నెరవేర్చిన కాశోల్లు...తరాలు మారినా తమ సొంత ఇంటి కలను మాత్రం నెరవేర్చుకోలేక పోయారని, ఇన్నాళ్లు గుడిసెల్లో దుర్భర జీవితం గడిపారని, వారి జీవితాల్లో వెలుగులు నింపడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూంఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని శాసన సభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తుక్కాపూర్ ఎక్స్ రోడ్‌లో కాశోల్ల కోసం నిర్మించ తలపెట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్ల స్థలాలను, అలాగే గోవర్ధనగిరి మధిర చిన్న ముత్యంపేట(పిట్టలవాడ)ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కాపూర్‌కు చెందిన నాయకుడే చాలా సంవత్సరాలు సర్పంచ్‌గా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నా కాశోల్ల గుడిసె జీవితాలు మారలేదని వారి అధ్వాన్న పాలనకు ఇదే నిదర్శనమన్నారు. వీరి దయనీయ దుస్థితిని చూసి చలించి అప్పటికప్పుడే 35 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్‌తో సహకరించాలని ఆయన కోరగా పూర్తి స్థాయిలో సహకరిస్తామని వారు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. గతంలో హౌసింగ్ లోన్ అంటే అవినీతికి కేరాఫ్‌గా నిలిచేదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా పక్కా ఇండ్లలోకి పంపిస్తామని ఆయన తెలిపారు.

గూడు కల్పించాం..జీవితాలు మీరు నిలబెట్టుకోవాలి

తరాలు మారినా మీ గుడిసె జీవితాలు మారలే..మా ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమా అని నేడు పక్కా ఇండ్లు నిర్మించి మీకు వసతి కల్పించాం. సమాజంలో అందరితో సమానంగా మీరు బతకాలన్నదే మా లక్ష్యం. పక్కా ఇండ్లు మేము నిర్మించాం. పక్కా జీవితాల కోసం మీరు కృషి చేయాలని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి మండలంలోని గోవర్ధనగిరి మదిర పిట్టలవాడ (ముత్యంపేట) వాసులను కోరారు. సోమవారం కాలనీలో ఇంటింటికీ తిరిగి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరంలో అర్హులైన వారందరి పిల్లలను తొగుటలో కస్తూర్బా హాస్టల్‌లో, మోడల్ స్కూల్‌లలో చేర్పించాలని ఆయన కోరారు. బాల్య వివాహాలతో తీరని నష్టం వాటిల్లుతుందని, 18 ఏండ్లు నిండిన వారికే వివాహాలు చేయాలన్నారు. అప్పుడే కల్యాణ లక్ష్మిపథకం వర్తిస్తుందన్నారు. ఇంటింటికీ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని మిర్‌దొడ్డిలోని ఇండేన్ గ్యాస్ డీలర్‌ను ఆదేశించారు. అలాగే కాలనీలో ఎల్‌ఎడీ లైట్లు పూర్తి స్థాయిలో బిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాలనీ వాసుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, సర్పంచ్‌లు తౌయేటి ఎల్లం, మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఏల్పుల స్వామి, నాయకులు గంటా రవీందర్, కలీమొద్దీన్, గడీల లక్ష్మారెడ్డి, రమేష్, బండారి స్వామిగౌడ్, సుతారి రాంబాబు, కొండల్‌రెడ్డి, స్వామిరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్‌రెడ్డి

బెజ్జంకి : వ్యవసాయానికి ప్రభుత్వం 24 గంటలపాటు నిరంతర కరెంట్ సరఫరా చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ ఒంటెల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం 24 గంటల కరెంట్‌ను సరఫరా చేయడం అభినందనీయమన్నారు. మండలంలో లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు సబ్‌స్టేషన్‌లు మంజూరు చేసి, రైతులకు అండగా నిలిచిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల నర్సయ్య, ఎంపీటీసీ లింగాల లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి కో ఇర్డినేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో..

కోహెడ: మండల కేంద్రంలోని పూసల సంక్షేమ సంఘ భవనంలో సోమవారం పూసల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇటీవల జరిగిన గొల్ల కురుమల సభలో సీఎం కేసీఆర్ సంచార జాతుల్లో ఉన్న పూసల కులాన్ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చిన సందర్భంగా పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఖమ్మం రమేశ్, చేను తిరుపతి, సుంకరి రవి, తుపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

○ హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ○ హుస్నాబాద్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిశీలన



హుస్నాబాద్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ కాంట్రాక్టరును ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవన్నారు. సోమవారం పట్టణ శివారులో జరుగుతున్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాది పనులు పూర్తయి పిల్లర్లు పోసే దశకు పనులు వచ్చినందున నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు. పనులు జరుగుతున్న ప్రదేశం మొత్తం తిరిగి కాంట్రాక్టరుకు పలు సూచనలు చేశారు. నిర్మాణాల విషయంలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం 160 ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, త్వరలోనే మరో 400 ఇండ్ల నిర్మాణాలు కూడా ప్రారంభం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, మార్కెట్ చైర్మన్ లింగాల సాయన్న, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కౌన్సిలర్లు దండి లక్ష్మి, ఇంద్రాల సారయ్య, గోవిందు రవి, లక్ష్మణ్‌నాయక్, చొప్పరి శ్రీనివాస్, నాయకులు గొర్ల వీరన్న, ఎడబోయిన తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

బాలుడ్ని అపహరించిన దుండగులు

సిద్దిపేట టౌన్ : విద్యార్థిని గుర్తు తెలియని దుండగులు అపహరించుకెళ్లి చితకబాదిన సంఘటన సిద్దిపేట వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగుచూసింది. వన్‌టౌన్ సీఐ నందీశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని వేములవాడ కమాన్ వద్ద నివాసముంటున్న మల్లయ్య కొడుకు ఆంజనేయులు వన్‌టౌన్ పరిధిలోని బ్రిలియంట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని దుండగులు బాలునికి మాయమాటలు చెప్పి బైక్‌పై తీసుకెళ్లినట్లు చెప్పారు. నర్సపురం ఎక్స్ రోడ్ వద్ద చెట్ల పొదల్లోకి ఆంజనేయులును తీసుకెళ్లి చితకబాదినట్లు తెలిపారు. ఈ విషయాన్ని తండ్రి మల్లయ్యకు బాలుడు తెలుపడంతో విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

కొత్త సంవత్సర వేడుకలకు వెళ్తితే ఇల్లు గుల్ల

11 తులాల బంగారం.. రూ.50 వేలు.. ల్యాప్‌టాప్ అపహరణ

సిద్దిపేట టౌన్ : కొత్త సంవత్సర వేడుకలకు ఇంటికి తాళం వేస్తే ఓ ఇల్లు గుల్లయిన సంఘటన సిద్దిపేట వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వన్‌టౌన్ సీఐ నందీశ్వర్‌రెడ్డి కథనం ప్రకారం.. పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ఇంటికి తాళం వేసి ఆదివారం రాత్రి స్నేహితుల వద్దకు వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని 11 తులాల బంగారు ఆభరణాలు, రూ.50 వేల నగదు, సుమారు రూ.50 వేల విలువ చేసే ల్యాప్‌టాప్ అపహరించుకెళ్లినట్లు వెల్లడించారు. పోలీసులకు సమాచారం అందివ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x})$ = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = N = Σf_i

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4. The men deviation from the median is M. D $= \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ = $\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ = $\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20-30	30-40	40-50
Num—stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	fid_i^2
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

N = 50, $\Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: N= Σf_i = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+ 32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i(x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - బి$_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - బి$_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు

1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం	దాని ప్రాముఖ్యత
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

సిద్దిపేట
ntnews.com ntsiddipet.com

నూతనోత్సాహం



కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : హారతి తీసుకుంటున్న భక్తులు

దేవాలయాలు, పర్యాటక ప్రాంతాల్లో జనసందోహం

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు మొదలైన వేడుకలు జోష్‌తో తెల్లవారే వరకు కొనసాగాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఆయా దేవాలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. ఉదయాన్నే కుటుంబ సమేతంగా దేవాలయాలను సందర్శనతో కిటకిటలాడాయి. ఉదయాన్నే మహిళలు, చిన్నారులు ఇండ్ల ముందు నూతన సంవత్సర వెల్‌కమ్ చెబుతూ రంగురంగుల ముగ్గులను వేసి సంబురాలు జరుపుకున్నారు. సిద్దిపేటలోని ప్రధాన పర్యాటక కేంద్రమైన కోమటి చెరువుకు పట్టణ ప్రజలే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో కోమటి చెరువు కట్టపై సందడి నెలకొంది. ఉదయం నుంచే వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో న్యూఇయర్ విషెస్ చెప్పుకున్నారు. ఒకరికొకరు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సరదాగా ఉల్లాసంగా గడిపారు.

చిన్నకోడూరులో..

చిన్నకోడూరు : మండల కేంద్రమైన చిన్నకోడూరుతో పాటు అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం చిన్నకోడూరులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద టీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమేశ్చంద్ర, రైతు సమన్వయ మండల కమిటీ సభ్యుడు పానుగంటి రమేశ్, టీఆర్ఎస్వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కొత్త సంవత్సరం ముగ్గులు

సిద్దిపేట అర్బన్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో ఇండ్లముందు పోటాపోటీగా రంగు రంగుల ముగ్గులు వేశారు. హ్యాపీ న్యూ ఇయర్ ముగ్గులతో ముస్తాబు చేశారు. చిన్నపిల్లలు, యువతులు, మహిళలు అత్యంత ఉత్సాహంగా ముగ్గులు వేశారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు సిద్దిపేట హౌజింగ్‌బోర్డు, మైత్రివనం, కాళ్లకుంటకాలనీ, ప్రశాంత్‌నగర్, రంగధాంపల్లి తదితర చోట్ల వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.



కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : కొత్త సంవత్సరం సందర్భంగా కోమటి చెరువు చిన్నారుల సందడి



సిద్దిపేట అర్బన్ :ముగ్గులు వేస్తున్న చిన్నారులు



చిన్నకోడూరు : కేక్ కట్ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

దేవాలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరం

సిద్దిపేట అర్బన్ : జిల్లాలోనే అత్యంత మహిమాన్విత దేవాలయంగా గుర్తింపు పొందిన రంగధాంపల్లి హనుమాన్ దేవాలయం మరింత అభివృద్ధికి సమష్టి కృషిచేయాలని 9వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల ఉమారాణి ఐలయ్య తెలిపారు. నూతన సంవత్సరం రోజున సోమవారం హనుమాన్ దేవాలయం కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ ఈర్ల సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కౌన్సిలర్ మామిండ్ల ఉమారాణి ఐలయ్య మాట్లాడుతూ ఇప్పటికే ఈ దేవాలయంలో దాతల సహకారంతో పాటు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ ఈర్ల సత్తయ్య మాట్లాడుతూ దాతలతో పాటు అందరి సమష్టి కృషితో దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగధాంపల్లి మాజీ సర్పంచ్ ముత్యాల కనకయ్య, కమిటీ కోశాధికారి పత్తి శంకరయ్య, సెక్రటరీ చెన్నోజి నరేందర్, దుర్గారెడ్డి, గాడిచర్ల యాదగిరి, జీకురు తిరుమల్, బాల్‌రాజు, సాయిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవీందర్, డాబా శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు.



దేవాలయ కమిటీ సమావేశంలో కౌన్సిలర్, తదితరులు


రాజకీయ శిక్షణా తరగతుల
పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేట అర్బన్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహించే రాజకీయ శిక్షణా తరగతులకు పెద్దఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో శిక్షణ తరగతులకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శివరాజు, కేపీ రాజేందర్, కిషన్, రాజు, కనకయ్య, శేఖర్, కె.రాజు, శ్రీశైలం, రాములు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

తడ్కపల్లిలో ప్రమాదవశాత్తు హోటల్ దగ్ధం

సుమారు రూ. 80 వేల నష్టం

సిద్దిపేట అర్బన్ : విద్యుత్‌షాట్ సర్క్యూట్ మూలంగా ప్రమాదం చోటు చేసుకుని గుడిసె హోటల్ దగ్ధమైన సంఘటన సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితురాలు కోటగిరి లలితవ్వ, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన నిరుపేద కోటగిరి లలితవ్వ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలో హోటల్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. యథావిధిగా రోజూ మాదిరిగానే ఆదివారం సాయంత్రం వరకు హోటల్ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లిపోయింది. రాత్రి సమయంలో హోటల్ పై వేలాడుతున్న విద్యుత్‌వైర్లు ఒక్క సారిగా షాట్ సర్క్యూట్‌కు గురై మంటలు రావడంతో హోటల్ దగ్ధమైంది. ఈ ప్రమాదం మూలంగా హోటల్‌లో ఉన్న కిరాణ సరుకులు, గ్యాస్ స్టవ్, టేబుల్లు, ఇతరత్రా ఫర్నీచర్ అంతా కాలి బూడిదైంది. ఈ సంఘటనతో సుమారు రూ. 80 వేల మేరకు నష్టం వాటిల్లిందని బాధితురాలు కోటగిరి లలితవ్వ పేర్కొంది. ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె విలపిస్తూ వేడుకుంది.



కాలిపోయిన వస్తువులు, గ్యాస్ స్టవ్

4వ తేదీన అథ్లెటిక్స్ జట్టు ఎంపిక

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా సబ్‌జూనియర్ అండర్ -10,11,14 బాలబాలికల అథ్లెటిక్స్‌లో (రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్) జిల్లా జట్ల ఎంపికను నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, వెంకటస్వామి తెలిపారు. ఈ ఎంపికలో ప్రతిభ గల క్రీడాకారులను ఈ నెల 8,9 తేదీల్లో గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

రైతులకు పాల క్యాన్ల పంపిణీ



జక్కాపూర్‌లో పాడి రైతులకు పాలక్యాన్లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

చిన్నకోడూరు : పాడి పరిశ్రమతో రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని సర్పంచ్ కోడి దేవేందర్, ఎంపీటీసీ మట్టె బాల్‌రెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండంలంలోని జక్కాపూర్‌లో హెరిటేజ్ ఆధ్వర్యంలో సోమవారం హెరిటేజ్ ప్రతినిధులతో కలసి ప్రజా ప్రతినిధులు పాడి రైతులకు పాల క్యాన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాడి రైతులకు ప్రోత్సాహకాలను అందిస్తున్నదన్నారు. పాడి రైతులకు లీటరుకు రూ. 4 ఇన్‌సెంటీవ్‌ను అందిస్తున్నదన్నారు. అనంతరం హెరిటేజ్ ప్రతినిధి నర్సింగరావు మాట్లాడుతూ హెరిటేజ్‌లో సభ్యత్వం పొందిన రైతులకు 2 లక్షల ప్రమాద బీమాతో పాటు పాడి పశువులు కొనుగోలు చేసుకోవడానికి బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.130 క్యాన్లను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి సుందర్, పాల సేకరణ ప్రతినిధి శ్రీనివాస్, హెరిటేజ్ సిబ్బంది మల్లేశం, పరమేశ్వర్‌రెడ్డి, భద్రయ్య తదితరులు ఉన్నారు.

నేడు బీజేపీ జాతీయ కార్యదర్శి రాక



మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్ : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్‌విజయ్ వర్గీయ సిద్దిపేటలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాడి మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం సిద్దిపేటలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో జరిగే బూతు కమిటీల సమావేశంలో పాల్గొంటారన్నారు. బీజేపీ జాతీయ నాయకుడితో పాటు రాష్ట్ర నాయకులు కూడా ఈ పర్యటనలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు, వివిధ మండలాల్లోని నేతలు, పార్టీ కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో యాదగిరి, మార్కండేయులు, జనార్దన్, భూమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శం.. తున్కిమక్త ప్రభుత్వ పాఠశాల

స్వచ్ఛ ఒడిలో పాఠాలు • ఆదర్శంగా నిలుస్తున్న తున్కిమక్త ప్రభుత్వ పాఠశాల • స్వచ్ఛ పురస్కార్‌కు ఎంపిక



తున్కిమక్త ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

వర్గల్: ప్రభుత్వ చదువులు ప్రైవేట్ చదువులకు దీటుగా మారుతున్నాయి. తాగునీరు, సన్న బియ్యం, శానిటేషన్, పాఠశాల చుట్టూ కాంపౌండ్‌వాలు నిర్మాణం ఉచిత పుస్తకాలు, ఉచిత దుస్తులు, సుశిక్షితులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన ఇలా అన్ని అంశాల్లో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో పిల్లల చదువులు చీకూ చింతలేకుండా కొనసాగుతున్నాయి. మండలంలోని మీనాజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని తున్కిమక్త ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు ఎంపికైంది. ఇటీవల జిల్లా స్థాయి విద్యా సమావేశంలో ఈ మేరకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి రాములు తెలిపారు. చక్కటి విద్యాబోధన, స్వచ్ఛమైన తాగునీటి వసతి, పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, మూత్రశాలలు, ఆవరణ నిండా పచ్చటి చెట్లు, అంతేగాకుండా మండలంలోని ఏ పాఠశాలకు లేని వర్షపు నీటిని శుద్ధిచేసే సంపౌజ్ నిర్మాణం ఉండటంతో స్వచ్ఛ పురస్కార్‌కు ఎంపికైంది. అలాగే విద్యార్థులు చేతులు కడుక్కునేందుకు వాష్‌బేసన్లు, చెత్తా, చెదారాన్ని ఎప్పటికప్పుడు తగులబెట్టేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ఈ పాఠశాలలో అనుసరిస్తున్న కొత్త విధానం. కార్పొరేట్ విద్యాస్థాయికి ఏమాత్రం తీసిపోకుండా చిన్నారులకు విద్యా బోధన అందిస్తున్నారు. 1 నుంచి 5వ తరగతుల్లో బాలురు 15 మంది, బాలికలు 13 మంది మొత్తం 28 మంది విద్యార్థులున్నారు. ఎచ్ఎం తన్నీరు మంజుశ్రీతో కలుపుకొని ఎన్.భవాని మరో టీచర్ ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు.


పాఠశాల ఆవరణలో పెరుగుతున్న హరితవనం


పాఠశాల్లో నిర్మించిన వర్షపునీటి శుద్ధికరణ సంపౌజ్

అందరికృషితోనే స్వచ్ఛ పురస్కార్...



ప్రజాప్రతినిధుల సహకారం, గ్రామస్తుల తోడ్పాటు రెండూ కలిసి మా పాఠశాలకు స్వచ్ఛ పురస్కార్‌ను వరించేటట్లు చేశాయి. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా ..సబ్జెక్టు పరంగా అన్ని అంశాల్లో మంచి తర్ఫీదును ఇస్తున్నాం. ముఖ్యంగా పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుంటున్నాం.

-మంజుశ్రీ, హెచ్ఎం

వ్యాయామంతో మానసిక ప్రశాంతత


సాయిజిమ్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ శ్రీశైలం

జగదేవ్‌పూర్ : ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు శరీరం దృఢంగా తయారై సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధి అలిరాజ్‌పేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి జిమ్‌పాయింట్‌ను సినీ హీరో అనిల్‌మొగిలితో కలిసి ప్రారంభించారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రోజుల్లో వ్యాయామం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందన్నారు. మంచి ఆరోగ్యానికి శరీర సౌందర్యానికి వ్యాయామం ఎంతో తోడ్పడుతుందన్నారు. వ్యాయామం తమకు నచ్చినట్లు కాకుండా నిపుణుల పర్యవేక్షణలో చేయాలని, వీటికి జిమ్‌పాయింట్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, అలిరాజ్‌పేట ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, నాయకులు కృష్ణ, సురేశ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మర్కూక్ : మండల పరిధిలోని వర్ధరాజ్‌పురంలో సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 2018 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలారి భిక్షపతి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరిగె కనకయ్య లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాములపర్తి సర్పంచ్ చంద్రకళతో పాటు ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

గజ్వేల్, నమస్తేతెలంగాణ : రాజీవ్ రహదారిపై ములుగు స్టేజీ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్‌కు చెందిన వెంకటేశం మహీంద్రా జైలో వాహనంలో హైద్రాబాద్ నుంచి రాజీవ్ రహదారి మీదుగా ప్రయాణిస్తూ ములుగు స్టేజీ వద్ద నర్సంపల్లి వైపు మలుగుతుండగా సిద్దిపేట నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. లారీ అదేవేగంతో రోడ్డు పక్కన ఉన్న రాయల్ హోటల్‌లోకి దూసుకు పోవడంతోట పిల్లర్ కూడా విరిగింది. కాగా, ఈ ప్రమాదంలో జైలో వాహనం డ్రైవర్ వెంకటేశం తీవ్ర గాయాలకు గురయ్యారు. ములుగు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఇబ్రహీంపూర్‌లో ఉచితవైద్యశిబిరం

చేగుంట : ఇబ్రహీంపూర్‌లో మంగళవారం ఉచితకంటివైద్యశిబిరం నిర్వస్తున్నట్లు సర్పంచ్ బెదరబోయిన నాగభూషణం పేర్కొన్నారు. చేగుంట మున్నూర్‌కాపు సంఘం ఆధ్వర్యంలోహైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి దవాఖాన రోటరీ క్లబ్ మేడ్చెల్ వారి సహకారంతో నిర్వహిస్తున్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని నాగభూషణం కోరారు.

శాలివాహనుల అభివృద్ధికి కృషి చేస్తాం

గజ్వేల్‌రూరల్: శాలివాహన కుమ్మరుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని నగరపంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో శాలివాహన సంఘం క్యాలెండర్‌ను నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో కుమ్మరుల పాత్ర ఎంతో కీలమన్నారు. జీవిత తుది, చివరి సందర్భాల్లో వారు తయారు చేసిన కుండలతోనే పవిత్ర కార్యాలను నిర్వహిస్తారన్నారు. కేవలం వారి కుల వృత్తితోనే కాకుండా సమాజానికి అవసరమైన వివిధ పనులను నిర్వహిస్తూ ఎంతో ఉపయోగపడుతున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. కుమ్మరుల అభివృద్ధికి సీఎంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు వేలాద్రి, కుమ్మరి సంఘం గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు యాదగిరి, గజ్వేల్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి స్వామి, కుమ్మర్ల యువజన విభాగం అధ్యక్షుడు సంతోష్‌లతో పాటు నాయకులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నగరపంచాయతీ చైర్మన్ భాస్కర్

ఘనంగా నర్సారెడ్డి పుట్టిన రోజు వేడుకలు

గజ్వేల్, నమస్తేతెలంగాణ : రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలు గజ్వేల్ నియోజకవర్గంలో ఘనంగా సోమవారం జరిగాయి. టీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ ప్రభుత్వ దావఖానాలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీఎన్ యువ సేన ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ ఆశాజ్యోతి కేంద్రంలో కేక్ కట్‌చేసి బాధిత పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ రాంచద్రం, రమేశ్ , రహీం, శంకరయ్య పాల్గొన్నారు.

వర్గల్‌లో..


ఆశాజ్యోతి కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం


నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న నాయకులు

వర్గల్: రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వర్గల్ మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డమీది కళావతి, మాజీ ఎంపీపీ నిమ్మ రంగారెడ్డి, సహకార సంఘం చైర్మన్ వేలూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ పోశయ్య ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు టీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, భీంరెడ్డి, ప్రభుదాస్‌గౌడ్, నర్సారెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


నూతన సంవత్సరంలో భాగంగా ఆలయంలో భక్తుల పూజలు

జగదేవ్‌పూర్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజలు సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు యువకులు కేకులు కోస్తూ, కేరింతలు కొడుతూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సరదాగా గడిపారు.

ఆలయాల్లో సందడి...

కొత్త సంవత్సత్సరాన్ని పురస్కరించుకొని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని వెంకటేశ్వరాలయం, చిన్నయి మిషన్ శ్రీకృష్ణాలయం, తీగుల్‌నర్సాపూర్‌లోని కొండపోచమ్మ దేవాలయం భక్తులతో సందడిగా మారింది.

కొండపాకలో

కొండపాక : నూతన సంవత్సరం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. యువకులు కేరింతలు కొ డుతూ హ్యాపీ న్యూఇయర్ అంటూ ఒకరినొకరు విషెష్ చెప్పుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జడ్పీటీసీ చిట్టి మాధురి, ఇన్‌చార్జి ఎంపీపీ భైరెడ్డి రాధాకిషన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దుర్గయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంబరాన్నంటిన సంబురాలు

వర్గల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఘనంగా జరిగాయి. 2018 నూతన సంవత్సరం కేక్‌లు కట్ చేసి యువకులు సంబురాలు పెద్ద ఎత్తున చేసుకున్నారు.



దుబ్బాక టౌన్: కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి



హుస్నాబాద్ : మైనార్టీ స్కూల్‌లో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్



సిద్దిపేట టౌన్ : కమిషనరేట్‌లో కేక్ కట్ చేస్తున్న సీపీ శివకుమార్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు రామలింగారెడ్డి, వొడితెల సతీష్‌కుమార్, సీపీ శివకుమార్

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

పర్యాటక ప్రాంతాల్లో జనసందోహం

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ: జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి 12 గంటలకు మొదలైన వేడుకలు తెల్లవారే వరకు కొనసాగాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఆయా దేవాలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. ఉదయాన్నే కుటుంబ సమేతంగా దేవాలయాలను సందర్శనతో కిటకిటలాడాయి. జిల్లాలోని సిద్దిపేట పట్టణంతోపాటు గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల, దుబ్బాక ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయాన్నే మహిళలు, చిన్నారులు ఇండ్ల ఎదుట నూతన సంవత్సర వెల్‌కమ్ చెబుతూ రంగు రంగుల ముగ్గులు వేశారు. సిద్దిపేటలోని కోమటి చెరువుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో కట్టపై సందడి నెలకొంది. కాగా దుబ్బాకలో జరిగిన నూతన సంవత్సర వేడుకలో ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి, హుస్నాబాద్‌లోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పాల్గొని కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు.

పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో...

సిద్దిపేట టౌన్ : పోలీసులందరూ ప్రజలకు మెరుగైన సేవలందించి కమిషనరేట్‌కు మరింత పేరు ప్రతిష్టలు తేవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శివకుమార్ అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో, ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నూతనంగా సంవత్సరంలో ఆధునిక టెక్నాలజీని మరింత ఉపయోగించుకొని సేవలందిద్దామన్నారు. హోంగార్డు నుంచి అడిషనల్ డీసీపీ వరకు అందరూ కష్టపడి పనిచేయడం వల్ల కమిషనరేట్‌కు మంచి పేరు వచ్చిందన్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సీపీకి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, అడిషనల్ సీపీ ఏఆర్ బాపురావు, ఏసీపీలు, సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



దుబ్బాక రామసముద్రం చెరువు కట్టపై పటాకులు కాల్చుతున్న దృశ్యం



సిద్దిపేట అర్బన్ : మైత్రివనంలో ఇంటి ఎదుట ముగ్గులు



హుస్నాబాద్ : ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న బాలిక



దౌల్తాబాద్ : రంగురంగుల ముగ్గులు వేస్తున్న మహిళ

తెలంగాణ అభివృద్ధికి కలిసొచ్చే ఏడాది

బంగారు తెలంగాణ సాధనకు 2018 కీలకం

తెలంగాణ రాష్ట్రం దేశంలో కొత్త చరిత్ర లిఖిస్తుంది

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

దుబ్బాక టౌన్: 2018 సంవత్సరం బంగారు తెలంగాణ నిర్మాణ సాధనకు గీటురాయి.. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా ముందుకు సాగుతున్నది. సాగునీటి కోసం రైతులు పడ్డ కష్టాలు, కన్నీళ్లు దూరమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. దుబ్బాక రామసముద్రం చెరువు కట్టపై నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యేడు బంగారు తెలంగాణ సాధనకు మరో మెట్టు లాంటిదన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఈఏడాది ప్రజలకు అంకితం చేసే విధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, వంద పడకల దవాఖాన, పాఠశాలల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొద్ది నెలల్లో మల్లన్నసాగర్ ప్రాజెక్టు కాల్వలు దుబ్బాక నియోజకవర్గానికి రాబోతున్నాయని, దీంతో ప్రతి చెరువు, కుంట జలకళతో కళకళలాడుతాయన్నారు. మల్లన్నసాగర్‌తో నియోజకవర్గంలోని లక్షా 30వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలంగా మారి రాష్ట్రానికే ఆకుపచ్చని తివాచీగా మారబోతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

బాధ్యతతో ప్రజలకు మరింత చేరువగా ..

నియోజకవర్గ ప్రజలకు బాధ్యతతో మరింత చేరువగా ఉంటూ సేవ చేస్తానని ఎమ్మెల్యే రామలింగారెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మంచి పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన వారి కలలను సాకారం చేసే విధంగా ముందుకు సాగుతానని చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, టీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులకు ఎమ్మెల్యే రామలింగారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఏల్పుల గౌతమీమహేష్, ఏఎంసీ చైర్మన్ గుండెల్లి ఎల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, నాయకులు తౌడ శ్రీనివాస్, ఆసస్వామి, బండి రాజు, పర్సకృష్ణ, రొట్టె రమేశ్, ఇల్లందుల శ్రీనివాస్, గజం కల్యాణ్, కృష్ణ, కీసరి రాములు, అధికం వెంకటస్వామి గౌడ్, కొట్టె సంతోష్, కొట్టె ఇందిరా రాజేందర్, నగరం రవి, జీడిపల్లి కిషన్, శేర్ల కైలాష్, టేకులపల్లి మల్లారెడ్డి, కోల వెంకటస్వామిగౌడ్, దేవుని రాజు, భట్టు ఎల్లం, ఎల్లారం శ్రీనివాస్, మల్లేశం యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా రామసముద్రం చెరువు కట్టపై టీఆర్‌ఎస్ శ్రేణులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున పటాకులు కాల్చారు.

సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

దుబ్బాక, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తున్నదని శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మండలం పర్శరామ్‌నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. 90 శాతం పైగా నిర్మాణ పనులు పూర్తికావడంతో త్వరలోనే లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇందుకు ఏర్పాట్లపై పార్టీ నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. ఆనంతరం ఎమ్మెల్యే రామలింగారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలలో రాష్ట్రంలోనే దుబ్బాక నియోజకవర్గం ముందుండడం సంతోషకరమన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో మరో వెయ్యి ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఎలాంటి రాజకీయాలకు తావుండదన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికోసం ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో దుబ్బాక జడ్పీటీసీ ఏల్పుల గౌతమీమహేశ్, ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పర్శరామ్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

- రూ. 10 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్
- శరవేగంగా కొనసాగుతున్న నిర్మాణం
- ఒకేభవనంలో పాఠశాలతో పాటు జూనియర్ కళాశాల..
- నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే సోలిపేట
- వచ్చే విద్యా సంవత్సరం నాటిని అందుబాటులోకి..





బడి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

'సీఎం' బడి..!

దుబ్బాక టౌన్ : సీఎం కేసీఆర్ చిన్ననాడు చదువుకున్న పాఠశాల భవనం నూతనంగా నిర్మించబడుతున్నది. పాఠశాల భవనంతో పాటు జూనియర్ కళాశాలను ఒకే భవనంలో నిర్మించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవన నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిర్మాణ పనులు సాగుతున్నాయి. సీఎం కేసీఆర్ దుబ్బాకలోని ఇదే పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించారు. ఏండ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలను నూతనంగా నిర్మించాలని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సంకల్పించారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకపోవడంతో పాఠశాల నిర్మాణానికి మొదటగా రూ.4.67 కోట్లను కేటాయిస్తూ అనుమతినిచ్చారు. జనవరి 11,2016న సీఎం కేసీఆర్ దుబ్బాక పర్యటనలో పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న జూనియర్ కళాశాల భవనం కూడా శిథాలావస్థకు చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న సీఎం వెంటనే పాఠశాల భవనంతో పాటు జూనియర్ కళాశాలను కలిపి ఒకే భవనంలో అన్ని హంగులతో మోడల్ భవనంగా నిర్మించాలని అందుకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు దుబ్బాకలో ప్రకటించారు. అందుకు అవసరమైన భవనాన్ని పాఠశాల,ఇంటర్మీడియట్ విభాగాలు సంయుక్తంగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నమూనాను తయారు చేసి ప్రభుత్వ అనుమతిని పొందారు. దీంతో పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను ఒకే భవనంలో నిర్మించేందుకు రాష్ట్ర విద్యా మౌలిక వసతుల కల్పన సంస్థ విభాగం నిర్మాణ పనులను గెలెక్సీ నిర్మాణ కంపెనీకి అప్పగించారు. భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే రెండు అంతస్తుల స్లాబ్‌ల పనులు పూర్తయ్యాయి. భవనానికి కుడి వైపు జూనియర్ కళాశాల సముదాయం, ఎడమ వైపు ఉన్నత పాఠశాల సముదాయం ఉండేందుకు నిర్మాణం జరుగుతున్నది. నిర్మాణ పనులను రాష్ట్ర విద్యామౌలిక వసతుల కల్పన సంస్థ డిప్యూటీ ఈఈ చందిరి శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అత్యాధునిక హంగులతో దేశంలో ఎక్కడా లేని విధంగా మోడల్ పాఠశాలగా రూపుదిద్దుకోవాలన్న సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. ఉన్నత పాఠశాలకు అవసరమైన అధునాతనమైన విశాలమైన తరగతి గదులు, సమావేశ మందిరాలు ఏర్పాటుతో పాటు జూనియర్ కళాశాలకు తరగతి గదులు, ప్రయోగశాలలు, విద్యార్థులకు సౌకర్యవంతమైన ఫర్నీచర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి(ఫైల్)

ఎమ్మెల్యే పర్యవేక్షణలో..

సీఎం కేసీఆర్ చిన్ననాడు చదువుకున్న పాఠశాల భవనం మోడల్ భవనంగా ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పర్యవేక్షణలో నిర్మిస్తున్నారు. దుబ్బాక పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ వస్తున్నారు. మొదట్లో పనులు కొంత నెమ్మదిగా జరగడం పట్ల సంబంధిత కాంట్రాక్టర్‌పై ఒత్తిడి పెంచి పనుల్లో పురోగతిని పెంచారు. మంత్రి హరీశ్‌రావు సైతం దుబ్బాక పర్యటనల సందర్భంగా పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతున్నది.

సీఎం ఆలోచనకు అనుగుణంగా నిర్మాణం



సీఎం ఆలోచనకు అనుగుణంగా దుబ్బాకలో సీఎం కేసీఆర్ చిన్ననాడు చదివిన పాఠశాల భవన నిర్మాణం జరుగుతున్నది. పాఠశాల, కళాశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పేద విద్యార్థులకు ప్రభుత్వపరంగా మంచి వసతులతో మెరుగైన విద్యనందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. పాఠశాల భవనంతో పాటు తాను ఇక్కడే చదివిన జూనియర్ కళాశాల భవనం కూడా ఒకే చోట నిర్మాణం జరగడం అదృష్టంగా భావిస్తున్నా. నిర్మాణ పనులను సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు తన ద్వారా తెలుసుకుంటున్నారు.

-ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

కాస్మోటిక్ కిట్లు



గజ్వేల్‌టౌన్: కస్తూర్బా గాంధీ, ఆదర్శ(మోడల్) పాఠశాలల విద్యార్థినులకు ప్రభుత్వం నూతన సంవత్సర కానుకను అందించింది. ప్రస్తుతం అందిస్తున్న రూ. 50 కాస్మోటిక్ చార్జీలకు బదులుగా రూ.290 విలువ చేసే 15రకాల వస్తువులతో కూడిన కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం కేసీఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చిన మూడున్నరేండ్లలోనే వందల సంఖ్యలో గురుకులాలు, కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేశారు. అయితే ఇందులో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు కలుగకూడదనే ఉద్దేశ్యంతో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. ఇప్పటికే సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీతో పాటు నాణ్యతతో కూడిన విద్యనందిస్తున్న ప్రభుత్వం కిట్ల పంపిణీని చేపట్టింది. విద్యార్థులకు పౌష్టికాహారం అందిచాలనే ఉద్దేశ్యంతో జనవరి నుంచే చికెన్, మటన్‌తో కూడిన కొత్త మెనూను అమలు చేస్తున్నది.

15రకాల వస్తువులతో కిట్..

ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థులకు ప్రభుత్వం అందించే రూ.50 కాస్మోటిక్ డబ్బులు విద్యార్థినులకు సరిపోవడం లేదని గుర్తించిన ప్రభుత్వం వాటి స్థానంలో రూ.290 విలువ చేసే 15 రకాలతో కూడిన కిట్లను పంపిణీ చేస్తున్నది. కొత్త సంవత్సర కానుకగా అందిస్తున్న ఈ కిట్‌లో సబ్బులు, షాంపు, కొబ్బరినూనె, పౌడర్, బట్టల సబ్బులు, చేతులు శుభ్రం చేసుకునేందుకు లిక్విడ్, రిబ్బన్లు, దువ్వెన, టూత్‌బ్రష్, దోమల కాయిల్స్, శానిటరీ నాప్‌కిన్స్, బొట్టుబిల్లలు, జుట్టుకు రబ్బర్లతో మరి కొన్ని వస్తువులు ఉంటాయి. మొదటి విడతలో కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు అందించిన తర్వాత గురుకులాల్లోనూ పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే కాస్మోటిక్ కిట్ల ద్వారా జిల్లాలోని 22 కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో చదువుకుంటున్న 2,569 మందితోపాటు 14 ఆదర్శ పాఠశాలల్లో చదువుకునే సుమారు 1200 మంది బాలికలకు చేకూరుతున్నది.



పాఠశాలలో విద్యార్థినులు

8న డిప్యూటీ సీఎం కడియం రాక..

జనవరి 8న గజ్వేల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉప ముఖ్యమంత్రి, విద్య శాఖ మంత్రి కడియం శ్రీహరి కాస్మోటిక్ కిట్లను పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కిట్లు జిల్లాకు చేరుకోగా కస్తూర్బా, మోడల్ విద్యాలయాలకు పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



విద్యార్థులతో కలిసి నిద్రిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

- గురుకుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- విద్యార్థులతో కలిసి భోజనం..
- పాఠశాలలోనే బస చేసిన ఎంపీ
- వేడినీటి సౌకర్యం కల్పిస్తానని హామీ

తూప్రాన్, నమస్తేతెలంగాణ : ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్చాలనే దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ ఉన్నారని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ టోల్ గేట్ వద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగులను తెలుసుకున్నారు. పాఠశాల వసతులు, భోజన సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం వంటి విషయాలపై అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యంతో భోజనం, తాగు నీరు నాణ్యతపై ఆరా తీశారు. స్కూల్ యూనిఫాం, బూట్లు కాస్మోటిక్ చార్జీలపై అడిగితెలుసుకున్నారు. తెలంగాణ ప్రముఖుల వేషధారణలతో కూడిన నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలు, 1954, 1969 లో జరిగిన తెలంగాణ ఉద్యమాలకు ముందు ఉద్యమాన్ని ఉవ్వెత్తున వెలిసేందుకు చేసిన ఉద్యమ ప్రణాళికపై అప్పటి తెలంగాణ కవులు, మేధావులు, ఉద్యమకారులు, నాయకులైన నారాయణ కాళోజీ, కొమురమ్‌భీం, ప్రొఫెసర్ జయశంకర్‌సార్, మాజీ ప్రధాని, దివంగత పీవీ నర్సింహరావు, సుధాకర్‌రెడ్డిలు చేసిన ప్రసంగాలు, ప్రయత్నాలను వారి పాత్రలలో నటించి విద్యార్థులు చూపిన ప్రతిభను ఎంపీ అభినందించారు. అర్ధరాత్రి 12 గంటల వరకు వారితోనే మాట్లాడి నూతనసంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలోనే రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదివే విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని చెప్పారు. వారు నిర్వహించిన తెలంగాణ ప్రముఖుల ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా అందని నాణ్యమైన విద్య నేడు ప్రభుత్వ విద్యాలయాల్లో అందిస్తున్నామని చెప్పారు. సన్న బియ్యంతో భోజన సదుపాయం వంటి పథకాలు విద్యార్థులకు ఓ వరం లాంటిదని చెప్పారు. విద్యార్థులు, వారి ఉన్నత విద్యకోసం ఎంతైనా ఖర్చుపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

విద్యార్థులకు వేడినీటి సౌకర్యం : ఎంపీ

గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ వారి ఇబ్బందులను తెలుసుకున్న ఎంపీ వారికి వేడి నీటితో స్నానం చేసేందుకు ఇబ్బంది ఉన్నట్లు గుర్తించారు. చలి కాలం కావడంతో స్నానం చేసేందుకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి వేడి నీటి సైకర్యం కల్పిస్తానని హామీచ్చారు. హీటర్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఏమైనా సమస్యలుంటే తమకు స్థానిక నేతల ద్వారా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ సుమన, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీశైలం గౌడ్, నాయకులు సుధాకరరెడ్డి, రవీందర్‌గౌడ్, రాం మోహన్‌గౌడ్, పెంటాగౌడ్, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



కిక్కిరిసిన మెదక్ చర్చి

మెదక్, నమస్తే తెలంగాణ: మెదక్ చర్చి సోమవారం భక్తులతో కిక్కిరిసింది. నూతన సంవత్సరం తొలి రోజు కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు, పర్యాటకులు తరలివచ్చారు. చర్చి ప్రెసిబెటరీ ఇన్‌చార్జి రెవరండ్ రాబిన్‌సన్ భక్తులనుద్దేశించి దైవ సందేశం చేశారు. ప్రార్థనల్లో చర్చి పాస్టర్ దిలీప్, జాషువా కమిటీ సభ్యులు గెలెన్ చిత్తరంజన్, అరుణ్‌దయాల్, ఉదయ్‌కిరణ్, సాలోమాన్, సువన్‌డగ్లస్, శాంతికుమార్, సంశాన్‌సందీప్, గంట సంపత్, జాయ్‌ముర్రే పాల్గొన్నారు.

ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఏడుపాయల దుర్గాభవానీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం శుభప్రదంగా గడువాలని అమ్మవారిని మొక్కుకున్నారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసిన వారు సైతం అమ్మవారి ఆలయం ముందు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన చేశారు. అమ్మవారిని మెదక్ ఆర్డీవో మెంచు నగేశ్ దర్శించుకున్నారు.



భక్తులతో కిటకిటలాడుతున్న ఏడుపాయల



అమ్మవారికి హారతి ఇస్తున్న దృశ్యం

పోలీసు కమిషనరేట్ పరిధిలో

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 47 కేసులు నమోదు

ఫలించిన పోలీసుల ముందస్తు ప్రణాళిక

సిద్దిపేట టౌన్ : మందుబాబులు తాగి వాహనం నడిపితే కేసులు నమోదు చేసి జరిమానా, జైలుకు పంపుతామని హెచ్చరికల నేపథ్యంతో డిసెంబర్ 31న రాత్రి వాహనదారులు రోడ్లపైకి వచ్చేందుకు జంకారు. సిద్దిపేట పోలీసు కమిషరేట్ పరిధిలో ఆదివారం రాత్రి 47 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ముందస్తు ప్రణాళికతో పోలీసులు ముందుకు వెళ్లడంతో కేసుల సంఖ్య గణనీయంగా తగ్గినట్టు పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట వన్‌టౌన్, టూటౌన్, ట్రాఫిక్ పోలీసులు 37 కేసులు నమోదు చేయగా, వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో 10 కేసులు నమోదైనట్లు పోలీసులు వివరించారు. పట్టుబడ్డ 47 మందిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిలో కొంత మందికి జరిమానాలు, జైలు శిక్ష పడే అవకాశం ఉందని వెల్లడించారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

'రెసిడెన్షియల్' పాఠశాలలు దేశానికే ఆదర్శం

■ కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు, విద్యాబోధన
■ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే వొడితెల అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని బీసీ హాస్టల్‌తో పాటు మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వయంగా తినిపించారు. మైనార్టీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లు నడుస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మైనార్టీ గురుకులాలు దేశంలో ఏ ప్రభుత్వం కూడా ఏర్పాటు చేయలేదన్నారు. నాణ్యమైన భోజన, నాణ్యమైన సౌకర్యాలు, బట్టలు అందించడంతో పాటు మినరల్ వాటర్‌ప్లాంట్లను కూడా ఏర్పాటు చేసి విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎంతో ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థానాల్లో నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హుస్నాబాద్ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతున్నదన్నారు. ఇప్పటికే ఎస్సీ, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయని, త్వరలోనే పీజీ విభాగాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ దేవేందర్‌రావు, ఎంపీపీ భూక్య మంగ, మార్కెట్ చైర్మన్ లింగాల సాయన్న, సైదాపూర్ జడ్పీటీసీ బిల్ల వెంకటరెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, మాజీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు ఇంద్రాల సారయ్య, దండి లక్ష్మి, గోవిందు రవి, లక్ష్మణ్‌నాయక్, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ దామోదర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

భక్తులతో కిటకిటలాడిన రాజేశ్వరాలయం


దర్శనం కోసం క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు

హుస్నాబాద్‌రూరల్ : మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో వేచి ఉన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు.

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : హుస్నాబాద్ పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఆదివారం రాత్రి 12గంటల సమయంలో పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి ఆహ్వానం చెప్తూ పట్టణంలో పలు ప్రధాన వీధుల్లో యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేరింతల మధ్య కేక్ కట్ చేశారు. హుస్నాబాద్ సీఐ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన యువకులకు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక బీసీ హాస్టల్‌తో పాటు మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ మహేందర్‌కు సీఐతో పాటు హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, మద్దూరు మండలాల ఎస్ఐలు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


బీసీ హాస్టల్‌లో విద్యార్థికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే



ఏసీపీకి శుభాకాంక్షలు చెప్తున్న సీఐ శ్రీనివాస్‌జీ, ఎస్ఐ

అక్కన్నపేటలో..

అక్కన్నపేట : మండల వ్యాప్తంగా కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.

కోహెడలో..

కోహెడ : మండల వ్యాప్తంగా 2018 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి : నూతన సంవత్సర వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంతోపాటు ఇతర ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. చర్చీలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థన చేశారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మండల నేతలు


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కోహెడ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండల టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు హన్మకొండ వెళ్లి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో ఎంపీపీ ఉప్పుల స్వామి, జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, జిల్లా నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి, మర్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తోట ఆంజనేయులు, డైరెక్టర్ తడ్కల రాజిరెడ్డి, ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, నాయకులు జాలిగాం శంకర్, చుంచు శ్రీనివాస్, ఎండీ సర్వర్, బత్తిని సంపత్ తదితరులున్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తదితరులు

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. పట్టణంలోని బీసీ హాస్టల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వికాస సమితి గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఇందులో నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ఇంద్రాల సారయ్య, దండి లక్ష్మి, వికాస సమితి నాయకులు శ్రీనివాస్, రాజమల్లయ్య, రవీందర్, కిషన్‌నాయక్, రాజమౌళి పాల్గొన్నారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కోహెడ: మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో సోమవారం 2018 నూతన సంవత్సర రెడ్డి సంఘం క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నీలం సురేందర్‌రెడ్డి, యూత్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గవ్వ కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇట్టిరెడ్డి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

'విశ్వ నాదాలు' కవితా సంపుటి ఆవిష్కరణ


కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న కవులు, అతిథులు

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : సామాజిక చైతన్యంలో కవులు, రచయితలు భాగస్వాములు కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్ నగర పంచాయతీ సమావేశ మందిరంలో ప్రముఖ కవి కామారపు విశ్వనాథం రచించిన 'విశ్వ నాదాలు' కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్ మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులే కవితా వస్తువుగా ఉపయోగించి విశ్వనాథం రచించిన కవితా సంపుటి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఇలాంటి రచనలు ఇంకా రావాల్సిన అవసరముందన్నారు. ప్రముఖ కవి, రచయిత దాస్యం లక్ష్మయ్య మాట్లాడుతూ మంచి రచనలు ప్రజలను చైతన్యం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి నామని సుజనాదేవి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, స్ఫూర్తి ప్రతినిధులు గుండోజు శంకర్, రాంకిషన్‌రావు, వీరసోమయ్య, కొండ చినమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : హుస్నాబాద్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగ దారుల సదస్సును బుధవారం నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ శివారులోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఉదయం 11గంటలకు జరిగే ఈ సదస్సులో వినియోగదారుల సమస్యలపై చర్చించడంతో పాటు వినియోగదారుల నుంచి సలహాలు సూచనలు స్వీకరిస్తామన్నారు. కావున అధిక సంఖ్యలో వినియోగదారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సాహిత్యం అందరినీ ఆలోచింపజేసేదిగా ఉండాలి

హుస్నాబాద్‌రూరల్ : సాహిత్యం అందరినీ ఆలోచింపచేసేదిగా ఉండాలని సీనియర్ కవి, పద్యకవితాభూషణ్ నారోజు రాజమౌళి అన్నారు. హుస్నాబాద్‌లో సోమవారం నిర్వహించిన కవుల సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో కవులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, కవుల రచనలు సంస్కరింపబడేదిగా అందరికీ అనువైనదిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత కవులు వారి రచనలను పుస్తక రూపంలోకి తీసుకువచ్చి వాటిని అందరికీ అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ప్రాంత కవులు శ్రీదాస్యం లక్ష్మయ్య, పోరండ్ల సత్యనారాయణ, వేముల తిరుపతిరెడ్డి, నాదమునుల రామారావు, కల్లెం లక్ష్మణ్, శ్రీహరి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.


కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్న ప్రజలు
- ఆలయాల్లో విశేష పూజల నిర్వహణ

చేర్యాల : కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు యువత ఘనంగా నిర్వహించారు. 2018కు స్వాగతం పలుకుతూ 2017కు అత్మీయ వందనం తెలుపుతూ యువతతో పాటు పలువర్గాలు చెందిన వ్యక్తులు విందు వినోదాలతో వేడుకలు నిర్వహించుకున్నారు. విద్యార్థులు కేక్‌లు కట్ చేసి పంచుకున్నారు. అలాగే నూతన సంవత్సర సమయం అసన్నం కాగానే జై తెలంగాణ నినాదాలతో పాటు హేపీ న్యూయర్ అంటు కరచాలనం, అలింగం చేసుకుంటూ బాణసంచా కాలుస్తూ ర్యాలీలు నిర్వహించారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ లక్ష్మణ్‌రావు, సతీశ్ అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. షాలేము ప్రార్థన మందిరంలో బ్రదర్ అందె విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేయడంతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. గ్రామాల్లో మహిళలు ఇండ్ల ముందు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తూ ముగ్గులు వేశారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు

పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రజలు పూజలు నిర్వహించారు. ధనుర్మాసోత్సవంలో భాగంగా సోమవారం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. వేకువజామునే మహిళలు మంగళహారతులతో ఆలయానికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. తెల్లవారు జామున నాలుగు గంటలకు మేలుకొలుపు ద్రావిడ ప్రభందపారాయణం, గోదా అష్టోత్తరం గోత్రనామార్చన, పాశురావిన్నపం, పొంగలి వితారణలతో ఆలయం కళకళలాడింది. వైదిక కార్యక్రమాలను శేషాచార్యులు, రాజు స్వామి నిర్వహించగా ఆలయాన్ని వికాసతరంగణి సభ్యులు సర్వాంగసుందరంగా అలంకరించారు.

కొమురవెల్లి : నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పటకుల మోతలతో గ్రామాలలో సందడి నెలకొంది. కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటు సంబరాలు జరుపుకున్నారు. యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బైక్‌ల మీద ప్రధాన వీధుల గుండా తిరుగుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు.

మద్దూరు : నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామాల్లో యువతీ యువకులు డీజేలను ఏర్పాటు చేసుకొని కేరింతలు కొడుతూ డ్యాన్స్‌లు చేశారు. మహిళలు తమ ఇండ్ల ముందు రంగులతో రకరకాల ముగ్గులు వేశారు. ఒక్కరికొక్కరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ గోపాలరావు తన సిబ్బందితో కలిసి కేక్‌ను కట్ చేశారు.



చేర్యాల : పూజల్లో పాల్గొన్న మహిళలు



మద్దూరు : కేక్ కట్ చేస్తున్న ఏఎస్ఐ గోపాలరావు



కొమురవెల్లి : గురువన్నపేటలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



చేర్యాల : కృష్ణవేణి పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు



చేర్యాల : చర్చిలో కేక్ కట్ చేస్తున్న బ్రదర్ విజయ్‌కుమార్ తదితరులు

నేడు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పర్యటన



ఎంపీపీ మాధవి

మద్దూరు : మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీపీ మంద మాధవీయాదగిరి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో కొమురవెల్లి ఆలయ కమిటీ చైర్మన్ బద్దిపడిగె కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మలిపెద్ది మల్లేశంలతో కలిసి ఎంపీపీ విలేకరులతో మాట్లాడారు. ఉదయం 10గంటలకు లద్నూర్‌లో శ్మశానవాటిక, 10-30గంటలకు వంగపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని తెలిపారు. 11-30 గంటలకు బెక్కల్‌లో దుర్గమ్మ గుడి నిర్మాణానికి, శ్మశానవాటిక నిర్మాణానికి, మద్దూరులో మధ్యాహ్నం శ్మశానవాటిక నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన ఉంటుందన్నారు. మధ్యాహ్నం ఏఆర్ గార్డెన్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరనున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు టీచర్ మృతి



యాదగిరి(ఫైల్)

కొమురవెల్లి : రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు టీచర్ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి మర్రిముచ్చాల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చదరుపల్లి యాదగిరి (27) సిద్దిపేటలో ఒక ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వ్యక్తిగత పనుల మీద సిద్దిపేటకు వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో పొన్నాల వద్ద ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొని తీవ్రంగా గాయపడిన యాదగిరిని 108 సిబ్బంది సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఆరు నెలల కుమారుడు ఉన్నారు.

ఆటో బోల్తాపడి యువకుడి మృతి



సాయికుమార్ మృతదేహం

మద్దూరు : ఆటో బోల్తాపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి జాలపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఐలేని సాయికుమార్ (17) అనే యువకుడు తన అన్న రాజ్‌కుమార్‌తో పాటు గ్రామానికి చెందిన రమేశ్, బందారం పర్శరాములులతో కలిసి రాత్రి వేళ టాటా మ్యాజిక్ వాహనంలో నంగునూరు మండల కేంద్రానికి వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ముగ్గురు వ్యక్తులకు స్వల్పంగా గాయాలయ్యాయి. కాగా కొత్త సంవత్సరం రోజున ప్రమాదం చోటు చేసుకొని సాయికుమార్ మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

ఉప ఎన్నికలో టీఆర్ఎస్‌దే విజయం



నామినేషన్ దాఖలు చేస్తున్న టీఆర్ఎస్ అభ్యరి నర్సమ్మ

చేర్యాల : ఆకునూరు(1) ఎంపీటీసీ ఉప ఎన్నిక బరిలో పోటీ చేసేందుకు టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శిగుల్ల నర్సమ్మ సోమవారం అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, జడ్పీటీసీ సుంకరి సరితామల్లేశంగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శివగారి అంజయ్య, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మంగోలు చంటి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, బండెల మహిపాల్‌రెడ్డి, చేర్యాల సర్పంచ్ ముస్త్యాల అరుణలతో పాటు గ్రామ, మండల పార్టీ నాయకులు, అభిమానుల మధ్య అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో పాటు శిగుల్ల రాజు సైతం మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం చివరి రోజు కావడంతో మరిన్ని నామినేషన్లు దాఖలు కానున్నాయి. ఇప్పటి వరకు నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వై.నర్సయ్య తెలిపారు.

ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తాం

ఆకునూరు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం తధ్యమని ఎంపీపీ శ్రీధర్, జడ్పీటీసీ సరిత, మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో తమ పార్టీ బలంగా ఉందని, ఏలాంటి గ్రూపులు, వర్గవిబేదాలు ఏమాత్రం లేవన్నారు. పార్టీ అభ్యర్థి ఏకగ్రీవంగా చేసేందుకు తాము ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్ రావు, ఉపసర్పంచ్ కోతి దాసు, గ్రామ అధ్యక్షుడు వంగాల శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నాయకులు మంతపురి సత్యం, పుప్పాల మహేందర్, శనిగరం లక్ష్మణ్, కర్రెడ్ల మహేందర్‌రెడ్డి, కర్రె శ్రీనివాస్‌రెడ్డి, కద్దూరి వీరయ్య, కోతి ఏబు, సయ్యద్ బలాల్, గొల్ల,కురుమ సంఘాల ప్రతినిధులు, సభ్యులు, ఇతర పార్టీల ప్రతినిధులు పందిల్ల అంజయ్య, అందె అశోక్, పొడాల నర్సింహులు, టి.బాలచారి తదితరులు ఉన్నారు.

ఆశ్రునయనాల మధ్య అర్చకుడి అంత్యక్రియలు

చేర్యాల : మల్లన్న ఆలయ అనువంశీక అర్చకుడు పడిగన్న గారి కుమారస్వామి అంత్యక్రియలు సోమవారం కొమురవెల్లిలో ఆశ్రునయనాల మధ్య ముగిశాయి. అంతిమ సంస్కారాలకు మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ కొండం మధుసూధన్‌రెడ్డి, ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, టీఆర్ఎస్ చేర్యాల మండల అధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, కొమురవెల్లి సర్పంచ్ గీస భిక్షపతి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు అక్కెనపల్లి నరేందర్ రెడ్డి, బండెల మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు మెరుగు శ్రీనివాస్‌గౌడ్, అధికార ప్రతినిధి పుర్మ ఆగంరెడ్డి, మాజీ సర్పంచ్ గొల్లపల్లి కిష్టయ్యలతో పాటు మల్లన్న ఆలయ పర్యవేక్షకులు రావుల సుదర్శన్, నీల శేఖర్, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులతో పాటు చేర్యాల, కొమురవెల్లి మండలాల నాయకులు హాజరయ్యారు.



పూలదండ వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పడిగన్నగారి కుమారస్వామి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పరామర్శించారు. సోమవారం ఎమ్మెల్యే దవాఖానకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పోస్టుమార్టం త్వరగా పూర్తియ్యేందుకు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యేతో సర్పంచ్ గీస భిక్షపతి, మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ డైరెక్టర్ ముత్యం నర్సింహులు, నాయకులు ఎమ్మార్ మల్లేశం, బత్తిని నర్సింహులు తదితరులు ఉన్నారు.



మృతుడి కుటుంబసభ్యుడు మల్లేశంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే



రాజగోపురం అవరణలో వేచి ఉన్న భక్తులు

మల్లన్న క్షేత్రంలో.. భక్తుల సందడి



పట్నం వేస్తున్న భక్తులు

చేర్యాల : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం సోమవారం భక్తులతో నిండిపోయింది. నూతన సంవత్సరం కావడంతో భక్తులతో పాటు విద్యార్థులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చారు. చేర్యాల, కొము రవెల్లి మండల ప్రజలతో పాటు జనగామ, హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్, గజ్వేల్, ప్రజ్ఞాపూర్, హుస్నాబాద్, కొండపాక, నంగునూరు తదితర పట్టణాల నుంచి భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకు న్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామి వారికి అర్చన, అభిషేకాలు నిర్వ హించి, పట్నం వేసి మొక్కులు తీర్చుకున్నారు. రాజగోపురం ఎదుట విద్యా ర్థులు, భక్తులు స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్నారు. మొదటి రోజు స్వామి వారిని దర్శించుకోవాలనే సంకల్పంతో కొమురవెల్లికి భారీగా భక్తులు వచ్చినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆల యవర్గాలు అన్ని వసతులు కల్పించారు. కార్యక్రమాల్లో పర్యవేక్షకులు రావుల సుదర్శన్, నీల శేఖర్, సిబ్బంది బత్తిని పోచయ్య, మేకల పోచయ్య, బ్రహ్మండ్ల పల్లి అంజయ్య, సార్ల విజయ్‌కుమార్, వైరాగ్యం జగదీశ్వర్, వెంకటాచారి, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సార్ల కనకయ్య, మాధవి, శ్రీనివాస్ తదితరులున్నారు. స్వామి వారిని కోదాడ కోర్టు న్యాయమూర్తి ప్రియాంక తన కుటుంబ సభ్యులతో దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా డిసెంబర్ 31వ తేదీ ఆదివారం సందర్భంగా స్వామి వారి ఖజానకు రూ.6లక్షల,27వేల ఆదాయం ఆర్జీత సేవలు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా చేకూరినట్లు, జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం సందర్భంగా సుమారు 3లక్షలకుపైగా ఆదాయం వచ్చిందని ఆలయ సిబ్బంది తెలిపారు.



గంగరేగు చెట్టు వద్ద భక్తులు



స్వామి వారిని దర్శించుకున్న న్యాయమూర్తి ప్రియాంక

సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : సీఎం కేసీఆర్‌ను ప్రగతిభవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం



దుబ్బాక టౌన్ : సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బాల్యమిత్రుడు బొమ్మెర వెంకటేశం



చేర్యాల : శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్

ఆలయాల్లో బారులు తీరిన భక్తులు



కొలువుదీరిన సరస్వతీమాత

వర్గల్ : నూతన సంవత్సరం 2018 ని పుస్కరించుకొని సోమవారం వర్గల్ దేవాలయాల్లో భక్తులు బారులు తీరారు. వర్గల్ విద్యాధరి సరస్వతీక్షేత్రం, నాచ గిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయాల్లో ఉదయం నుంచే దేవతామూర్తుల దర్శనం కోసం పెద్దసంఖ్యలో తరలివచ్చారు. నూతన సంవత్సరంలో అంతా మంచే జరుగాలని కుటుంబ సమేతంగా లక్ష్మీనృసంహస్వామిని దర్శనం చేసు కున్నారు. ముఖ్యంగా విద్యార్థులు సరస్వతీమాతను దర్శించుకునేందుకు విద్యా ధరి కొండకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. రెండు ఆలయాల్లో కలిపి వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ సంద ర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యనిర్వాహకులు చర్యలు చేపట్టారు.



వర్గల్‌లో.. అమ్మవానిరి దర్శించుకుంటున్న భక్తులు



అమ్మవారి దర్శనంకోసం బారులు తీరిన భక్తులు



నాచగిరి.. కొలువుదీరిన లక్ష్మీనృసింహస్వామి



నాచగిరి.. క్యూలైన్లో బారులు తీరిన భక్తులు